క్లుప్తంగా

ఆధార్‌తోనే ఎరువుల పంపిణీ



నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): రైతులకు ఆధార్ ద్వారానే ఎరువులు విక్రయించాలని వ్యవసాయాధికారి నీతి డీలర్లకు సూచించారు. గురువారం మండలంలోని పాలెం, లట్టుపల్లి, బిజినేపల్లి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను, ఎరువులను పరిశీలించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ బిజినేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 60.48 మెట్రిక్ టన్నుల యూరియా, రైతుసేవ కేంద్రంలో 48 మెట్రిక్ టన్నుల యూరియా, ప్రైవేటు డీలర్స్ వద్ద 178.215 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు వివరించారు. ఈ–పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బంది, డీలర్లు ఉన్నారు.

భారీ వర్షం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురవడంతో చెరువుకుంటలు పూర్తిగా నిండి అలుగులు పారాయి. గ్రామాల్లోని వీధులు చెరువులను తలపించాయి. వేరుశనగ, మినుము పంటలు నీటిలో మునిగిపోయాయని రైతులు వాపోయారు.

తెలకపల్లిలో..



తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం భారీవర్షం కురిసింది. రోడ్లు జలమయం అయ్యాయి. పలు ఇళ్ల ఆవరణలో వర్షం నీరు చేరింది. ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. రైతులు తమ పంట పొలాల్లో సాగు చేసిన పత్తి చేతి కొచ్చే ముందే వర్షాలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పత్తి తీసేందుకు కూలీలు ఇబ్బందులు పడ్డారు.

పిడుగుపాటుతో వ్యక్తికి గాయాలు

పెంట్లవెల్లి: మండలంలోని రామాపురం వాగు తిప్ప సమీపంలో గ్రామానికి చెందిన జి శేఖర్ గురువారం పిడుగుపాటుకు గురయ్యాడు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. అదేసమయంలో శేఖర్ పొలంలో పనులు చేస్తుండగా పిడుగుపడింది. దీంతో యువకుడు స్పృహ కోల్పోయి కిందపడి గాయపడ్డాడు. గమనించిన రైతులు యువకుడిని చికిత్స నిమిత్తం కొల్లాపూర్ ఆస్పత్రికి తరలించారు.

శ్రీరాముడి కటౌట్ల పంపిణీ

కల్వకుర్తిరూరల్: పట్టణంలో ముఖ్య కూడళ్లలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసేందుకు 100 శ్రీరాముడి కటౌట్లను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సమకూర్చారు. గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు పలువురు యువజన సంఘాలకు అందజేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మురళి, సందీప్, ఉదయ్, ప్రవీణ్, అంజిలు కలిసి వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో మహేశ్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌లో పూజలు

చారకొండ: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ అధికారులు గురువారం మిషన్‌లకు, ఆయుధాలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ జానకి రామ్, శేఖర్, శ్రీను, బాలు నాయక్, వెంకటయ్య, సిబ్బంది శ్రీశైలం, దయాకర్, గణేష్, చందులాల్ ఉన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

లింగాల: మండల కేంద్రంలో ఈ నెల 8వ తేదీన గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన విషయం విధితమే. మృతదేహాన్ని పోలీసులు అదే రోజు రాత్రి అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. వృద్ధురాలికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో గురువారం రాత్రి పోలీసులు, గ్రామ పంచాయతీ వారు కలిసి ఖననం చేసినట్లు ఎస్‌ఐ జగన్‌మోహన్ తెలిపారు.

రెండు ఉద్యోగాలు సాధించిన మౌలాలి

బల్మూర్: మండలంలోని కొండనాగులకు చెందిన దాసరి మౌలాలి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు. రెండు నెలల కిందట గురుకుల టీజీటీలో హిందీ పండిట్ ఉద్యోగం సాధించి అంబటిపల్లిలోని మహాత్మ జ్యోతీరావు పూలే గురుకులంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల డీఎస్సీలో లాంగ్వేజ్ పండిట్ (హిందీ) ఉద్యోగం సాధించాడు.



బిజినేపల్లి మండలం వెల్గొండలో..



వెల్దండలో..



తాడూరు మండలం సిర్సవాడలో..



కొల్లాపూర్‌లో..

నేత్రపర్వంగా అమ్మవారికి పూజలు

సాక్షి, నెట్‌వర్క్: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో అమ్మవారికి గురువారం పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా దుర్గామాతను వివిధ రూపాల్లో అలంకరించారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. నాగర్‌కర్నూల్, తాడూరు, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, ఉప్పునుంతల, పెద్దకొత్తపల్లి, వెల్దండ, చారకొండ, మన్ననూర్‌లో అమ్మవారిని దుర్గామాతగా కొలిచారు. పలు పార్టీల నాయకులు మండపాల వద్ద దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. పలు గ్రామాల్లో బతుకమ్మలు ఆడుతూ సందడి చేశారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తిగీతాలను ఆలపించారు.



అచ్చంపేటలో పూజలు చేస్తున్న మహిళలు



లింగాలలో..



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో..



మన్ననూర్‌లో..



పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో..



అచ్చంపేట అంజనీమాత సేవా సమితి ఆధ్వర్యంలో...



తాడూరులో..

బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..



ఊర్కొండలో బతుకమ్మతో ఉద్యోగులు, మహిళలు



వెల్దండ మండలం అంతిరెడ్డిపల్లిలో..

వెల్దండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అంతిరెడ్డిపల్లి హనుమాన్ దేవాలయ ఆవరణంలో మహిళలు బతుకమ్మలను అందంగా తయారుచేశారు. చిన్నపెద్ద తేడా లేకుండా ఆటపాటలతో అలరించారు. అనంతరం సమీప చెరువులో బతుకమ్మలను నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ: మండల కేంద్రంలో గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఉద్యోగులు బొడ్డెమ్మ ఆడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఎంపీడీఓ కృష్ణయ్య కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నేడు బతుకమ్మ వేడుకలు

అచ్చంపేట: పట్టణంలో మహాబతుకమ్మ వేడుకలను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం, 133/32 కేవీ సబ్‌స్టేషన్ పక్కన బతుకమ్మ ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి బహుమతి రూ.50వేలు, రెండో బహుమతికి రూ.25 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నారు. ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి, రేలారేలా గంగ, బిగ్‌బాస్ ఫేమ్ సింగర్ యాక్టర్ బోలే షావలి, నీతూక్వీణ్, వర్షిణి, నానిపటేల్, మాస్టర్ అశోక్ డ్యాన్సర్ బృందంచే మ్యూజికల్ నైట్‌కు ఏర్పాట్లు చేశారు. సీతారాలగుట్ట స్థలంపై ఏర్పాటు చేసిన ఐలవ్‌యూ అచ్చంపేట లోగో, జెండాను ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆవిష్కరణ చేయనున్నారు.



అచ్చంపేటలో ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్



కబడ్డీ పోటీలను ప్రారంభించిన సూర్యప్రతాప్‌గౌడ్



పెంట్లవెల్లిలో..

పెద్దకొత్తపల్లి: క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, ఎస్‌ఐ సతీష్‌లు అన్నారు. మండలంలోని సాతాపూర్‌లో గురువారం రాత్రి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. శివ రాజేశ్వర్‌రావు, గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ పద్మమ్మ, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, నారాయణరావు, అర్జున్, శేషయ్య, అంజనేయులు, కుర్మయ్య, రాజు, నాగేష్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని గోపాలపురంలో గురువారం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. పోటీలను వంగ సత్యనారాయణగౌడ్, యాదగిరిగౌడ్ పాల్గొని ప్రారంభించారు. నిర్వాహకులు క్రీడలు స్నేహపూర్వక వాతావణాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలని యువకులకు సూచించారు. కార్యక్రమంలో దామోదర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

పాన్‌గల్: వీపనగండ్ల మండల కేంద్రంలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రేమద్దులలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మహాసభలకు ప్రతి కుటుంబం నుంచి తోచిన విధంగా విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, అంజనేయులు, వెంకటయ్య, భగత్, ఎండీ ఖాజా, మల్లేష్, బుడ్డయ్య, లక్ష్మయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



చారకొండ: మండలంలోని తుర్కలపల్లి, సారంబండ తండాలో గురువారం మహిళ మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు బీజేపీకి ఆదరణ పెరుగుతోందన్నారు. దేశ భద్రతకోసం ప్రధాని నరేంద్రమోదీ నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఇప్పటివరకు 4 వేల సభ్యత్వాలు చేయించినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణచంద్రారెడ్డి, జ్యోతి, సందీప్, శ్రీరామ్, మహేష్ రెడ్డి, శరత్ తదితరులు ఉన్నారు.

నల్లబెల్లం పట్టివేత



వెల్దండ: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గురువారం తెల్లవారు జామున ఎన్‌ఫోర్స్‌మెంట్ మహబూబ్‌నగర్, కల్వకుర్తి ఎక్సైజ్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. 840 క్వింటాళ్ల నల్లబెల్లం, 40 కేజీల పట్టిక, 10 లీటర్ల సారా పట్టుకున్నారు. సీఐలు రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలంలోని చరికొండకు చెందిన కాట్రావత్ రమేష్ కారులో గురువారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో హైదరాబాదులోని బేగం బజార్ నుంచి అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామానికి అక్రమంగా 28 బస్తాలు(840 క్వింటాళ్ల) నల్లబెల్లం, పట్టిక, సారా తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సృజన్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, మునీందర్, పరశురామ్, తాజుద్దీన్, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి



అచ్చంపేట: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఎన్నికల ఉపస్థితి ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్(ఈడీసీ) ఉత్తర్వులను ఇవ్వాలని గురువారం కలెక్టర్ బదావత్ సంతోష్‌కుమార్‌కు ఎస్టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆలస్యం కారణంగా పదవివిరమణ, పదోన్నతులు, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు, రాష్ట్ర అదనపు కార్యదర్శి ఈశ్వర్, కార్యదర్శి రమేష్, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

ఊర్కొండ: కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. ఆంజనేయులు, ఆర్. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల కన్వీనర్ పరశురాములు అధ్యక్షతన ప్రథమ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. కార్మికులకు న్యాయం చేసేవరకు నిరంతరం పోరాడుతామన్నారు. మున్సిపల్, పంచాయతీ, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లకు, వీఓఏలు, మిషన్ భగీరథ కార్మికులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె .వెంకటేశ్వర్లు, మండల నాయకులు చంద్రయ్య, బాలస్వామి, జ్యోతి, ఆంజనేయులు, మల్లమ్మ, ప్రభావతి, నర్మదా, నిరంజన్, కృష్ణయ్య, తిరుపతమ్మ నీలకంతం రాములు, షఫీ, సరస్వతి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు

సన్మానాలు..



మన్ననూర్: ఉమామహేశ్వరం ఆలయ డైరెక్టర్‌గా ఎన్నికైన మన్ననూర్ గ్రామ నివాసి సంబు శోభ వెంకటరమణను గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామంలోని ఓం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబలి బుచ్చయ్య, సత్యనారాయణ, ఎంఏ రహీంలతో పాటు కార్యకర్తలు సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు.

ఉపాధ్యాయురాలికి..



కల్వకుర్తిరూరల్: మండలంలోని యంగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లింగమ్మ కుమార్తె శ్రీలత ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో జీవశాస్త్రం విభాగంలో స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా ఉద్యోగం సాధించింది. గురువారం గ్రామంలో శ్రీలతను గ్రామస్తులు అభినందించి సన్మానించారు. మాజీ సర్పంచ్ సత్యం, రామస్వామి, జహంగీర్, విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి..

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన వి. హాసిని నీట్ పరీక్షల్లో 531 మార్కులు సాధించి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీటు పొందింది. గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి హాసినిని సన్మానించి అభినందించారు. అదే విధంగా చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన అజయ్‌కుమార్ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో సంతోషం వ్యక్తం చేసి సన్మానించారు. మాజీ ఎంపీపీ పుట్టరాంరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, చల్లా మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడికి..

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుడు మంతటి నారాయణను ఘనంగా సన్మానించారు.

జీతాలు చెల్లించాలని ధర్నా



పెంట్లవెల్లి: పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ వర్కర్లు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ జీతాలు లేక పండుగ పూట కార్మికులు పస్తులు ఉండాల్సిన దుస్థితి ఉందన్నారు. మూడు నెలల నుంచి వేతనాలు రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ సభ్యులు చిట్టెమ్మ, లక్ష్మి, శాలమ్మ, చందు, చెన్నమ్మ, పద్మ, చిన్న నర్సింహా, అమ్ములమ్మ, రజితలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ అంధత్వ నివారణ దినోత్సవం



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో గురువారం ప్రపంచ అంధత్వ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రం కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు మాట్లాడుతూ జ్ఞానేంద్రియాలలో ప్రధానమైనవి కళ్లు అని పేర్కొన్నారు. కళ్ల ఆరోగ్యానికి తగిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దేవల్‌తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ సత్యం, నాగరాజు, మల్లయ్య, ఖాజా, గోవర్ధన్‌రెడ్డి, చెన్నయ్య, కుర్మయ్య, లక్ష్మయ్య, ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.